
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
ఆదివారం, జూన్ 28, 2026




## ఎల్నినో ప్రభావం..
# రైతన్నలో ఆందోళన

## కరుణించని వరుణుడు

**చిన్నంబావి, జూన్ 27 (ప్రజాజ్యోతి)**
చిన్నంబావి మండల వ్యాప్తంగా ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో రైతాంగంలో తీవ్ర ఆందోళన నెలకొంది. ఎల్నినో ప్రభావంతో ఈ ఏడాది సాధారణం కంటే వర్షపాతం తగ్గిందనే అభిప్రాయం రైతుల్లో వ్యక్తమవుతోంది. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై కార్తులు గడుస్తున్నప్పటికీ సరైన వర్షాలు లేకపోవడంతో సాగు పనులు మందగించాయి.ఇప్పటికే విత్తనాలు చల్లిన రైతులు పంటల భవిష్యత్తుపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పొలాల్లో తగినంత తేమ లేకపోవడంతో మొలకెత్తిన పంటలు ఎండుముఖం పట్టే ప్రమాదం ఏర్పడింది. మరోవైపు ఇంకా విత్తనాలు వేయని రైతులు వర్షాల కోసం ఎదురు చూస్తూ కాలం గడుపుతున్నారు.రానున్న రోజుల్లో విస్తారంగా వర్షాలు కురవకపోతే ఖరీఫ్ పంటలకు తీవ్ర నష్టం వాటిల్లే అవకాశముందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే వ్యవసాయ పనుల కోసం చేసిన పెట్టుబడులు వృథా అవుతాయేమోననే భయం వారిని వెంటాడుతోంది. ఇప్పటికైనా వరుణుడు కరుణించి సమృద్ధిగా వర్షాలు కురిపించాలని రైతన్న వేడుకుంటున్నాడు.



## ఎన్యూమరేషన్ పత్రాల పంపిణీని
# వేగంగా చేపట్టాలి

### నారాయణపేట జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక



# నూతన సాంకేతికతపై అవగాహన కలిగి ఉండాలి

### నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్

నారాయణపేట ప్రతినిధి
జూన్ 27 (ప్రజా జ్యోతి)
నారాయణపేట జిల్లా ఎస్పీని ఐటీ కోర్ (ఐటీ కోర్) విభాగాన్ని ఎస్పీ డాక్టర్ వినీత్, ఐపీఎస్ ఈరోజు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఐటీ కోర్ పనితీరు, డిజిటల్ సేవలు, సాంకేతిక వనరుల వినియోగం, పోలీసు శాఖలో అమలవుతున్న వివిధ ఆధునిక అప్లికేషన్ల వినియోగంపై ఆరాతీశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... నేటి ఆధునిక యుగంలో పోలీసింగ్ పూర్తిగా సాంకేతికత



# కలుషిత ఆహార బాధితులను పరామర్శించిన మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

– జనరల్ ఆస్పత్రిలో వైద్యుల కొరతపై ఆందోళన.. తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్




# వరి రైతన్నలకు.. కన్నీళ్లు మిగిల్చిన దళారులు..!

**- వరి ధాన్యం కొనుగోలు చేసి...**
**ఊడయించిన దళారులు**
**- మోసపోయామని గ్రహించిన రైతన్నలు కలెక్టరేట్లో ఫిర్యాదు**
**- బిజినాపల్లి వాస్తువులైన శివ.అరవిందుపై పిఎస్ లో ఫిర్యాదు**
**- 300 మంది రైతుల వద్ద ధాన్యం**
**కొనుగోలు చేసి మోసం చేసిన వైనం**
**-- కలెక్టరేట్లో మీడియా వద్ద తమకు**
**న్యాయం చేయాలని వాపోయిన రైతన్నలు**



**నాగర్ కర్నూల్ జూన్ 27 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**

నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండల కేంద్రానికి చెందిన, ఇద్దరు ట్రేడర్స్ బ్రోకర్లు అయిన కటికే శివాజీ కటికే అరవింద్ బిజ్నాపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మూడు వందల రైతుల వద్ద వరి కొనుగోలు చేసి... రైతులకు కన్నీళ్లు మిగిల్చి... వారం రోజుల్లో రూపాయలు ఇస్తామని డమ్మీ చెక్కులు రాసి ఉడయించిన సంఘటన కలకలం రేపింది. ఇదిలా ఉండగా శనివారం రోజు కలెక్టరేట్ వద్ద రైతులు వచ్చి, సంబంధిత అధికారులకు కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ సుమారుగా ఒక్కొక్క రైతు వద్ద 100 కింటల నుంచి 200 కింటల్లోపు వివిధ గ్రామాల200 రైతుల వద్ద బ్రోకర్లు వడ్లు కొనుగోలు చేసి,మూడు కోట్ల మేరకు మోసం చేసి ఫోన్ స్విచాఫ్ చేసుకోవడం జరిగిందని రైతులు కలెక్టరేట్ వద్ద మీడియాతో వాపోయారు. నంది వడ్డేమాన్, గుండాల, అలీపూర్, షహీణపేట, నాయినిపల్లి, వెలుగొండ, బీజనాపల్లి, ఈ గ్రామాల రైతుల వద్ద వడ్లు కొనుగోలు చేసి, బిజినపల్లి గ్రామానికి చెందిన వడ్ల వ్యాపారులు అయిన దళారులు శివాజీ అరవింద్ మోసం చేసి పరార్ అయ్యారని రైతులు పేర్కొన్నారు. మాకు న్యాయం చేయాలని బిజినపల్లి పోలీస్ స్టేషన్లో, ఫిరాదు చేయడం జరిగిందని స్పష్టం చేశారు. ఈ సంఘటనపై చరవాణి ద్వారా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డికి వివరించడం జరిగిందని. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి అన్ని విధాలుగా రైతులకు ఆదుకుంటామని భరోసా కల్పించారని ఈ సందర్భంగా రైతులు వ్యాఖ్యానించారు. ఇలాంటి దళారుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు. మేము ఆరుగాలం కష్టించి పండించిన వరి ధాన్యాన్ని, ఈ ఇద్దరు వ్యక్తులు దాన్యం కొనుగోలు చేసి నమ్మవలకి, మోసం చేశారని రైతులు కన్నీరు మున్నీరయ్యారు. మాకు న్యాయం జరగకపోతే రైతులందరూ కలిసి ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని రైతులు రాములు, కేశవయ్య, ఆంజనేయులు పాపయ్య హెచ్చరించారు. కలెక్టరేట్ మీడియా సమావేశంలో వివిధ గ్రామాలకు చెందిన రైతులు కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు



## మిగిలిన ఆహారాన్ని నాణ్యత పరిశీలించిన తర్వాతే స్వీకరించాలి

**– ఫుడ్ పాయిజనింగ్ ఘటనల నేపథ్యంలో ప్రజలకు జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా సూచన**

మహబూబ్‌నగర్, జూన్ 27 ( ప్రజా జ్యోతి బ్యూరో ): జిల్లాలో పెండ్లిళ్లు, శుభకార్యాలు, విందు కార్యక్రమాలు, సామూహిక భోజనాల అనంతరం మిగిలిపోయిన ఆహారాన్ని స్వీకరించే ముందు దాని నాణ్యత, తాజాదనం, పరిశుభ్రతను తప్పనిసరిగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ప్రజలకు సూచించారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఇటీవల మిగిలిన ఆహారం తీసుకోవడం వల్ల ఫుడ్ పాయిజనింగ్ ఘటనలు నమోదవుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆమె పేర్కొన్నారు. పెళ్లిళ్లు, ఇతర వేడుకల అనంతరం మిగిలిన ఆహారాన్ని స్వచ్ఛంద సంస్థలు, సేవా సంస్థలు అవసరమైన వారికి పంపిణీ చేసే సందర్భాల్లో ఆహారం సురక్షితంగా ఉందో లేదో నిర్ధారించుకోవడం అత్యంత ముఖ్యమని కలెక్టర్ తెలిపారు. ఆహారం తయారైన సమయం, నిల్వ చేసిన విధానం, పరిశుభ్రత ప్రమాణాలు, రవాణా పరిస్థితులను పరిశీలించిన తర్వాతే పంపిణీ చేసి వినియోగించాలని సూచించారు. ఎక్కువసేపు గది ఉష్ణోగ్రత వద్ద నిల్వ ఉంచిన ఆహారం త్వరగా కలుషితమై ఆరోగ్య సమస్యలకు దారితీసే అవకాశం ఉందని ఆమె హెచ్చరించారు. ముఖ్యంగా చిన్నారులు, గర్భిణీలు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు ఇలాంటి ఆహారం విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



సేవా కార్యక్రమాల పేరుతో పంపిణీ చేసే ఆహారాన్ని పరిశుభ్రమైన పాత్రల్లో నిల్వ చేసి, సురక్షిత పరిస్థితుల్లో తరలించాలని నిర్వాహకులకు సూచించారు. ఆహారంలో వాసన, రంగు, రుచి లేదా నాణ్యతలో మార్పులు కనిపిస్తే వెంటనే దానిని వినియోగించకుండా పారవేయాలని తెలిపారు. ఆహారం తీసుకున్న తర్వాత వాంతులు, విరేచనాలు, కడుపునొప్పి, జ్వరం, వికారం వంటి లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా సమీప ప్రభుత్వ ఆసుపత్రి లేదా వైద్య కేంద్రాన్ని సంప్రదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజల ఆరోగ్య రక్షణ అందరి బాధ్యత అని పేర్కొన్న జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, ప్రతి ఒక్కరూ ఆహార భద్రతా నిబంధనలు పాటించి సురక్షితమైన, నాణ్యమైన ఆహారాన్నే వినియోగించాలని కోరారు. అలాగే శుభకార్యాల నిర్వాహకులు, క్యాటరింగ్ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు ఆహార పంపిణీలో పూర్తి బాధ్యతతో వ్యవహరిస్తూ ఆహార వ్యర్థాలను తగ్గించడంతో పాటు ప్రజల ఆరోగ్య సంరక్షణకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## ఉద్యోగ నిర్వహణలో బదిలీలు సర్వసాధారణం

నారాయణపేట ప్రతినిధి జూన్ 27 (ప్రజా జ్యోతి)

పోలీస్ స్టేషన్‌లో గత సుమారు ఐదు సంవత్సరాలుగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న ముగ్గురు పోలీసు కానిస్టేబుళ్లకు శనివారం ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణపేట సీఐ శివశంకర్, టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు, పోలీస్ స్టేషన్ సిబ్బంది కలిసి వారిని శాలువాతో సత్కరించి, జ్ఞాపికలను అందజేసి వారి సేవలను అభినందించారు.

బదిలీపై మల్లేష్ మద్దూర్ పోలీస్ స్టేషన్‌కు, రాము కృష్ణా పోలీస్ స్టేషన్‌కు, సృజన దామరగిద్ద పోలీస్ స్టేషన్‌కు వెళ్తున్నారు.

ఈ సందర్భంగా సీఐ శివశంకర్, ఎస్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... ఉద్యోగ జీవితంలో బదిలీలు సర్వసాధారణమని, ఒక ప్రాంతంలో విధులు నిర్వహించిన అనంతరం మరో ప్రాంతంలో ప్రజలకు సేవ చేసే అవకాశం రావడం పోలీసు శాఖలో భాగమని అన్నారు. నారాయణపేట పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించిన కాలంలో ముగ్గురు కానిస్టేబుళ్లు క్రమశిక్షణ, అంకితభావం, నిజాయితీతో పనిచేసి శాఖకు మంచి పేరు తీసుకొచ్చారని కొనియాడారు.ఎక్కడ విధులు నిర్వహించినా అదే సేవాభావంతో ప్రజలకు అందుబాటులో ఉండాలని, చట్ట పరిరక్షణలో నిబద్ధతతో పనిచేస్తూ శాఖ ప్రతిష్ఠను మరింత పెంచాలని సూచించారు. ప్రజలతో స్నేహపూర్వకంగా మెలుగుతూ, వారి సమస్యలను సత్వరమే పరిష్కరించే దిశగా కృషి చేయాలని ఆకాంక్షించారు.బదిలీపై వెళ్తున్న సిబ్బంది కొత్త విధి నిర్వహణ ప్రాంతంలోనూ అదే క్రమశిక్షణ, అంకితభావం, సేవా దృక్పథంతో పనిచేసి ఉన్నతాధికారుల ప్రశంసలు పొందాలని ఆకాంక్షిస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎస్ ఐ2 గాయత్రి, పోలీసు సిబ్బంది పాల్గొని బదిలీపై వెళు ్తన్న కానిస్టేబుళ్లకు శుభాకాంక్షలు తెలియజేశారు.




## కలుషిత ఆహార బాధితులను పరామర్శించిన మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

మహబూబ్‌నగర్, జూన్ 27 ( ప్రజా జ్యోతి బ్యూరో ) : కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురైె మహబూబ్‌నగర్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మోతినగర్ వాసులను మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ శనివారం పరామర్శించారు. బాధితుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని, వారికి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, కలుషిత ఆహారం వల్ల మోతినగర్ ప్రజలు అనారోగ్యానికి గురికాగానే బీఆర్ఎస్ కార్పొరేటర్లు, పార్టీ నాయకులు వెంటనే స్పందించి బాధితులను ఆస్పత్రికి తరలించారని తెలిపారు. సాధారణ బదిలీల కారణంగా పలువురు వైద్యులు ఇతర ఆస్పత్రులకు వెళ్లిపోవడంతో ప్రస్తుతం మహబూబ్‌నగర్ జనరల్ ఆస్పత్రిలో వైద్యులు, నర్సింగ్ సిబ్బంది కొరత ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. కొత్తగా వైద్యులను నియమించకుండా లేదా ఇతర ఆస్పత్రుల నుంచి ప్రత్యామ్నాయ వైద్యులను పంపకుండా ప్రస్తుతం పనిచేస్తున్న వైద్యులను రిలీవ్ చేయొద్దని ప్రభుత్వాన్ని కోరారు. తాము అధికారంలో ఉన్న సమయంలో మహబూబ్‌నగర్‌కు తొలి మెడికల్ కాలేజీని తీసుకురావడంతో పాటు జనరల్ ఆస్పత్రిలో పడకల సంఖ్యను పెంచి, వెయ్యి పడకల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని నిర్మించామని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి సొంత జిల్లాలోని ప్రభుత్వ ఆస్పత్రిలోనే వైద్యుల కొరత ఉండడం ఆందోళనకరమని అన్నారు. ఇంత పెద్ద ఘటన జరిగినప్పటికీ ఉన్నతాధికారులు స్పందించి పరిస్థితిని పరిశీలించకపోవడం విచారకరమని పేర్కొన్నారు. వెంటనే ఆస్పత్రిని సందర్శించి బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఎన్యూమరేషన్ పత్రాల పంపిణీని వేగంగా చేపట్టాలి

**నారాయణపేట ప్రతినిధి జూన్ 27 (ప్రజా జ్యోతి)**

జిల్లాలోని అన్ని గ్రామాలు, పట్టణాలలో ఎన్యూమరేషన్ పత్రాల పంపిణీని వేగంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక ఆదేశించారు. శనివారం ఆమె ఉట్కూర్ మండల కేంద్రంలో ఎన్యూమరేషన్ పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. స్థానిక కార్గిల్ చౌరస్తా, గ్రామ పంచాయతీ కార్యాలయాల సమీపంలో గల నివాసాలకు వెళ్ళి ఓటర్లకు ఎన్యూమరేషన్ పత్రాలను పంపిణీ చేశారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ( సర్) కార్యక్రమంలో బోగస్ ఓట్ల ను మాత్రమే తొలగించడం జరుగుతుందని, అర్హులైన ఏ ఒక్కరి ఓటు తొలగించే ప్రసక్తే లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇంటింటికి వచ్చే బీఎల్ వో లకు ఓటర్లు సహకరించి, ఎన్యూమరేషన్ పత్రాలను తప్పక పూరించి ఇవ్వాలని ఆమె సూచించారు. ఎన్యూమరేషన్ పత్రాలను ఓటర్లు త్వరగా నింపేటట్లు బీ ఎల్ వో లు, బీ ఎల్ ఏ లు చొరవ తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అశోక్ కుమార్, ఎంఈ వో మాధవి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన సాంకేతికతపై అవగాహన కలిగి ఉండాలి

ఆధారంగా మారింది. ఏర్పాటు చేసిన ప్రతి అధికారి, సిబ్బంది నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని నేర్చుకుని, శాఖలో ప్రవేశపెడుతున్న కొత్త అప్లికేషన్ల వినియోగంపై పూర్తి అవగాహన ఉండాలని సూచించారు.

ఆధునిక పోలీసు శాఖలో సాంకేతిక వినియోగంలో ఉన్న గాండివ, సి ఈ ఐ ఆర్ , సి సి టి ఎం సి, ఐ సి జె సి, ఇ–ఆఫీస్, సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్, క్రైమ్ అనలిటిక్స్, ఏఐ ఆధారిత డేటా విశ్లేషణ, జిపిఎస్ ఆధారిత పెట్రోల్ వ్యవస్థలు, డిజిటల్ డాక్యుమెంట్ మేనేజ్‌మెంట్, డిజిటల్ ఫైర్ నిర్వహణ, సీసీటీవీ మానిటరింగ్, సోషల్ మీడియా సమాచార ప్రసార వ్యవస్థ, వీడియో కాన్ఫరెన్స్, వీడియో ద్వారా ప్రజలకు మరింత వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించబడతాయి.

సాంకేతిక పరిజ్ఞానాలలో నిరంతరం వస్తున్న మార్పులను తెలుసుకుని విధి నిర్వహణలో అమలు చేయవలసి ఉంది, డిజిటల్ పోలీసింగ్‌ను మరింత సాంకేతిక పరిపుష్టిని ఎస్పీ చేసింది. ప్రతి అధికారి కొత్త అప్లికేషన్లపై శిక్షణ పొందడంతో పాటు సిబ్బందికి కూడా అవగాహన కల్పించాలని తెలిపారు.

ప్రజలకు మెరుగైన సేవలు అందించడం, నేరాల నియంత్రణ, దర్యాప్తు వేగవంతం చేయడం, ఈ సమయంలో సమీక్షించడం, పరిశోధన వంటి అంశాల్లో ఆధునిక సాంకేతికత కీలక పాత్ర పోషించిందని జిల్లా ఎస్పీ పేర్కొంది. ఈ తనిఖీల్లో డీఎస్పీ లు మహేష్, నల్లపు లింగయ్య, ఐటీ కోర్ సిబ్బంది లక్ష్మీనారాయణ, మహేష్ ఉన్నారు.

# ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు తక్షణమే భద్రత ఏర్పాటు చేయాలి

## డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు ఎలాంటి హాని జరిగినా సీఎం రేవంత్ రెడ్డిదే బాధ్యత

## తెలంగాణ రాష్ట్ర ఆర్ ఎస్ పి ఫౌండేషన్ డైరెక్టర్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా యువ నాయకులు కారంగి బ్రహ్మయ్య

**కొల్లాపూర్ జూన్ 27 ప్రజా జ్యోతి**

నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజక వర్గం ఆర్ ఎస్ పి ఫౌండేషన్ ఆఫీస్ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ కారంగి బ్రహ్మయ్య ప్రజా జ్యోతి పత్రికతో ముఖాముఖి.బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ ఐపీఎస్ అధికారి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ భద్రతను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తొలగించడంపై తీవ్ర దుమారం రేగింది. ఆయనకు మళ్లీ కచ్చితంగా సెక్యూరిటీ పునరుద్ధరించాలని తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన ప్రభుత్వాన్ని బిఆర్ఎస్ పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా యువ నాయకులు డిమాండ్ చేశారు, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆర్ ఎస్ పి ఫౌండేషన్ అదేవిధంగా భారత రాష్ట్ర సమితి పార్టీ ఆధ్వర్యంలో ధర్నాలు రాస్తా. రోకలు. నిరసనలు. ఆందోళనలు చేపడతామని తెలంగాణ రాష్ట్ర ఆర్ఎస్పి ఫౌండేషన్ డైరెక్టర్ కౌరంగి బ్రహ్మయ్య ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నారు.భద్రత ఉపసంహరణ వివాదం: ప్రభుత్వం ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా ఇంటెలిజెన్స్ నివేదికలు లేకుండానే డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సెక్యూరిటీని మరియు బుల్లెట్ ప్రూఫ్ వాహనాన్ని తొలగించింది. రాష్ట్ర ప్రభుత్వము మళ్లీ తిరిగి తొలగించిన బుల్లెట్ ప్రూఫ్ వాహనాన్ని సెక్యూరిటీని తక్షణమే నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఆయన నిత్యం ప్రజా పాలన ప్రభుత్వం పై ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల పైన నిలదీస్తూ ప్రజల పక్షాన నిలబడి ప్రజలకు ఇచ్చిన ఆరోగ్యారెంటీ లను రాష్ట్ర ప్రభుత్వాన్ని గుర్తు చేస్తున్నారని ఆయన మీద రాష్ట్ర ప్రభుత్వం కక్ష కట్టి సెక్యూరిటీని బులెట్ ప్రూఫ్ వాహనాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసివేస్తారా, అనంతరం బడుగు బలహీన వర్గాల పేద విద్యార్థులకు ఆదర్శంగా నిలిచిన ఆర్ఎస్పి ఫౌండేషన్ వ్యవస్థాపకులు అయిన డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు రాష్ట్ర ప్రభుత్వము భద్రత కల్పించాలి, లేనియెడల



రాష్ట్రవ్యాప్తంగా ఆర్ ఎస్ పి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాస్తారోకో లను నిర్వహిస్తామని తెలంగాణ రాష్ట్ర ఆర్ ఎస్ పి ఫౌండేషన్ డైరెక్టర్ బ్రహ్మయ్య రాష్ట్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు, దీనిపై ఆయన స్పందిస్తూ ఆర్ఎస్పీకి ఎలాంటి హాని జరిగినా సీఎం రేవంత్ రెడ్డిదే బాధ్యత వహించాల్సి ఉంటుంది అని ఆర్ఎస్పీ ఫౌండేషన్ తరపున రాష్ట్ర ప్రజల తరఫున ప్రజా పాలన ప్రభుత్వానికి ఆర్ ఎస్ పి ఫౌండేషన్ డిమాండ్: బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న నాయకుడు ఆర్ ఎస్ పి. టిఆర్ఎస్ పార్టీ పెద్దలు కూడా ప్రజా పాలన ప్రభుత్వ నీ ఖండించారు. ప్రవీణ్ కుమార్ ప్రజల పక్షాన బలహీన వర్గాల కోసం నిరంతరం పోరాడే నాయకుడని ఆయనకు హత్య ప్రమాదం ఉన్నందున వెంటనే అదనపు సెక్యూరిటీ కల్పించాలని ఆర్ ఎస్ పి ఫౌండేషన్ డిమాండ్ చేశారు.భవిష్యత్తు కార్యాచరణ: రాజకీయ కక్ష తో తెలంగాణ ప్రభుత్వం ఈ పని చేసిందని ఆర్ ఎస్ పి ఫౌండేషన్ మాట్లాడారు. డా. ఆర్ ఎస్ పి ప్రవీణ్ కుమార్‌కు తక్షణమే ప్రభుత్వము రక్షణ కల్పించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా అభిమానులు కార్యకర్తలు రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలుపుతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని చేశారు. కార్యక్రమంలో ఆర్ఎస్పి ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు లంపీస్కిన్ నివారణ టీకాలు

## పెద్దమారూర్ లో జోరుగా ఎల్ఎస్డీ నివారణ టీకాలు.. రైతులకు అప్రమత్తత సూచనలు

**చిన్నంబావి, జూన్ 27 (ప్రజాజ్యోతి)**

పశువులకు లంపీ స్కిన్ వ్యాధి సోకకుండా రైతులు ముందస్తు జాగ్రత్తగా తప్పనిసరిగా నివారణ టీకాలు వేయించాలని పశువైద్యాధికారి డాక్టర్ స్వాతిరెడ్డి సూచించారు. చిన్నంబావి మండల పరిధిలోని పెద్దమారూర్ గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన లంపీ స్కిన్ డిసీజ్ (ఎల్ఎస్డీ) నివారణ టీకాల కార్యక్రమంలో ఆమె మాట్లాడారు.గ్రామంలోని పశువులకు టీకాలు వేయించారు రైతులకు వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. లంపీ స్కిన్ డిసీజ్ వైరస్ వల్ల వచ్చే ప్రమాదకర అంటువ్యాధి అని, దోమలు, ఈగలు, తేళ్లు వంటి కీటకాల ద్వారా వేగంగా వ్యాపిస్తుందని తెలిపారు. ముఖ్యంగా తెల్లజాతి ఆవులు, చిన్న దూడలు ఈ వ్యాధి బారిన పడే అవకాశం ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు.వ్యాధి సోకిన పశువుల్లో తీవ్ర జ్వరం, శరీరంపై పెద్ద పెద్ద దద్దుర్లు, గడ్డలు ఏర్పడటం, ఆకలి మందగించడం, పాల దిగుబడి తగ్గడం వంటి



లక్షణాలు కనిపిస్తాయని వివరించారు. ప్రభుత్వం ముందస్తు చర్యల్లో భాగంగా మండలంలోని అన్ని గ్రామపంచాయతీల్లో దశలవారీగా టీకాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ప్రతి రైతు తమ పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించి పశుసంపదను సంరక్షించుకోవాలని కోరారు.లంపీ వ్యాధిని అరికట్టడంలో టీకానే అత్యంత ప్రభావవంతమైన రక్షణ కవచమని పేర్కొన్న అధికారులు, వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే సమీప పశు వైద్యాధికారులను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కేతాపగ జయమ్మ--లక్ష్మయ్య, లైవ్‌స్టాక్ అసిస్టెంట్ గంగరాజు, కార్యాలయ సిబ్బంది అటెండర్ రాజు, భాషతో పాటు రైతులు పాల్గొన్నారు.

# హెల్త్ కార్డ్ ల పై సమస్యలను పరిష్కరించాలి

నాగర్ కర్నూల్ : జూన్ 27 (ప్రజా జ్యోతి)

నాగర్ కర్నూల్ జిల్లా ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సమస్యలపై అధ్యక్షుడు శ్రీధర్,ప్రధాన కార్యదర్శి వెంకట శెట్టి శనివారం సంయుక్త ప్రకటన విడుదల చేసారు.ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని,ప్రస్తుతం ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ సమస్య నడుస్తుందని వెంటనే తాము ఎదుర్కొంటున్న సమస్యలైన విశ్రాంత ఉద్యోగుల పెన్షన్ నుండి బేసిక్ పే లో 1.5% ఒకటి జూన్ 2026 నుంచి మినహాయించి నందున అదే తేదీ నుంచే మెడికల్ కవరేజ్ వర్తింపజేయాలని,భార్యాభర్తలు పెన్షనర్లుగా ఉన్నప్పుడు ఒకరి పెన్షన్ నుండి మాత్రమే ప్రీమియం మినహాయించాలని,ఫ్యామిలీ పెన్షనర్ ఎవరైనా ఉద్యోగంలో ఉంటే వారి రెండు ఐడీలపై ప్రీమియం కట్ చేయకుండా ఒకే ఐడితో ప్రీమియం మినహాయించాలని,డిజిటల్ హెల్త్ కార్డు ఇవ్వకముందే స్కీము సంబంధించినటువంటి నియమ నిబంధనలు,గైడ్లైన్స్ స్పష్టంగా ఇవ్వాలని,కొత్తగా ఇవ్వబోయే ఈ హెచ్ ఎస్ కార్డుల ద్వారా అన్ని సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లలో,జిల్లా హెడ్ క్వార్టర్లలో,తాలూకా హెడ్ క్వార్టర్లలో పూర్తిస్థాయి ఉచిత వైద్యం అందజేయాలని,రాష్ట్ర సరిహద్దు జిల్లాలలో ఉండే పెన్షనర్ళ్ళు వారికి దగ్గరలో ఉన్న ప్రక్క రాష్ట్రాలలోని హాస్పిటల్స్ లో ఉచిత వైద్యం లభించే విధంగా చర్యలు తీసుకోవాలని,ప్రతి విశ్రాంతి ఉద్యోగికి సంవత్సరంలో ఒకసారి ఉచిత మాస్టర్ హెల్త్ చెకప్ అందుబాటులోకి తేవాలని,

స్వర్గస్తులైన పెన్షనర్ల దివ్యాంగులైన సంతానానికి ఉచిత వైద్యం లభించాలని,డిజిటల్ హెల్త్ కార్డులు అందజేసే ముందే ఏ హాస్పిటల్లో డిజిటల్ కార్డుల వైద్య సేవలు ఉచితంగా అందుతాయో హాస్పిటల్ లిస్టులను ప్రకటించాలని,జిల్లాల్లో హెడ్ క్వార్టర్లు వెల్నెస్ సెంటర్లు ఏర్పాటు చేసి నిరంతరం పనిచేసే విధంగా చూడాలని,వెల్నెస్ సెంటర్లలో,హాస్పిటల్స్ లో కార్డుపై బిపి,షుగర్,ఈసీజీ టెస్టు అందుబాటు

లో ఉండెలా చూడాలని కోరారు.వయసు పైబడిన పెన్షనర్లు ప్రభుత్వ ఉచిత వైద్య పథకం అమలు లేనందున కార్డులు ఆలస్యమవుతున్నందువల్ల వైద్యం అందుబాటులో లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ సమస్యను వెంటనే పరిష్కరించి పెన్షనర్లకు,ఉద్యోగస్తులకు వైద్యం అందేట్లు చూసి,ఆరోగ్యపరమైన ఇబ్బందులను తొలగించాలని కోరారు.కార్యక్రమంలో మండల అధ్యక్షులు బుసిరెడ్డి సుధాకర్ రెడ్డి,తిటుపతి రెడ్డి, పాండురంగయ్య,లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# ఐ డీ ఓ సి నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్






**నారాయణపేట ప్రతినిధి జూన్ 27 (ప్రజా జ్యోతి)**

నారాయణ పేట జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద నూతనంగా నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీస్ కాంప్లెక్స్ (ఐ డి ఓ సి ) పనులను శనివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక పరిశీలించారు. ఆర్ అండ్ బీ అధికారులతో కలిసి

భవనం మొత్తం తిరిగి నిర్మాణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. బిల్డింగ్ లోని కలెక్టర్ ఛాంబర్, మీటింగ్ హాల్, అదనపు కలెక్టర్, ఏ వో చాంబర్లను పరిశీలించారు. బిల్డింగ్ లోపల చాంబర్ల కు కిటికీలు, తలుపులను వెంటనే బిగించాలని, వైరింగ్, శానిటరీ పనులన్నింటినీ వెంటనే పూర్తి చేయాలన్నారు. మీటింగ్ హాల్ లో ప్రొజెక్టర్, సౌండ్ సిస్టమ్, మీటింగ్ హాల్ కలరింగ్ కోసం ఇతర జిల్లాలలోని కలెక్టరేట్ భవనాలలో ఆయా మీటింగ్ హాల్స్, కలెక్టర్ ఛాంబర్ ల డిజైన్ల ను చూసి, అలాంటి వాటినే ఇక్కడ డిజైన్ చేయాలని ఆదేశించారు. అంతలోపు వుడెన్ వర్క్ ప్రారంభించాలన్నారు. అలాగే భవనం వెనుకభాగంలో దారిని ఏర్పాటు చేసి గేటును అమర్చాలని ఆర్ అండ్ బీ అధికారులకు సూచించారు. బిల్డింగ్ బయట ఆవరణలో హెలిప్యాడ్ ఏర్పాటు చేయడానికి కుదరదని, హై టెన్షన్ విద్యుత్ వైర్లు ఉన్నాయని అధికారులు కలెక్టర్ కు తెలపగా, ఆ స్థలాన్నీ వాహనాల పార్కింగ్ కు కేటాయించాలని, పార్కింగ్ షెడ్డు పై మహిళా సంఘాల సభ్యుల సోలార్ పవర్ ప్లాంటు ఏర్పాటు గురించి అధికారులతో ఆమె చర్చించారు. అనంతరం కలెక్టర్ బంగ్లా వెనుక భాగంలో 2 ఎకరాలలో స్థలంలో 5 కోట్ల తో కొనసాగుతున్న ఇందిరా మహిళా సమాఖ్య భవన నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. ఆ భవనంలోని మీటింగ్ హాల్, ఇతర గదులను చూశారు. భవనం బయట స్థలంలో హెలిప్యాడ్ ఏర్పాటుకు అవకాశం ఉంటే చూడాలని ఆర్ అండ్ బీ అధికారులకు సూచించారు. భవన ఆవరణలో ఒక వైపు రహదారిని ఏర్పాటు చేసి, మిగతా స్థలంలో గ్రీనరీ ఏర్పాటు చేయాలని డీ ఆర్డీ ఓ వెంకట్ రాములు కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బీ ఈ ఈ వెంకట రమణ, డీ ఈ రాములు, పీ ఆర్ ఈ ఈ అశోక్ కుమార్, ఆయా శాఖల ఏ ఈ లు, వర్క్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

## ఏఎస్ఐగా పదోన్నతి పొందిన జి.యాదగిరికి అభినందనలు



మహబూబ్‌నగర్, జూన్ 27 ( ప్రజా జ్యోతి బ్యూరో ) : స్పెషల్ బ్రాంచ్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ ఏఎస్ఐగా పదోన్నతి పొందిన జి.యాదగిరికి జిల్లా ఎస్పీ దరావత్ జానకి పదోన్నతి సూచికను బహుకరించారు. ప్రస్తుతం స్పెషల్ బ్రాంచ్‌లో విధులు నిర్వహిస్తున్న యాదగిరి ఏఎస్ఐగా పదోన్నతి పొంది జోగులాంబ గద్వాల జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఎస్పీ జానకి పదోన్నతి సూచికను అందజేసి అభినందనలు తెలియజేశారు. కొత్త బాధ్యతల్లోనూ ఇదే కర్తవ్యనిష్ఠ, క్రమశిక్షణతో సమర్థవంతమైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. 1990 బ్యాచ్‌కు చెందిన జి.యాదగిరి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో పోలీస్ కానిస్టేబుల్‌గా సేవలు ప్రారంభించారు. తన సుదీర్ఘ సేవాకాలంలో నారాయణపేట, సిద్ధాపూర్, బొమ్మరాజ్‌పేట్, మహబూబ్‌నగర్ టూ టౌన్, వన్ టౌన్, అల్లంపూర్, నవాబ్‌పేట్, మిడ్జిల్ ప్రాంతాల్లో విధులు నిర్వహించారు.

# సుదీర్ఘ సేవలకు ఘన వీడ్కోలు

**-నిబద్ధతకు ప్రతీక బూసిరెడ్డి వెంకట్రామ్ రెడ్డి**

**-డీఈఓ రమేష్ కుమార్**



**నాగర్ కర్నూల్ : జూన్ 27 (ప్రజా జ్యోతి)**

నాగర్‌కర్నూల్ జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా సుదీర్ఘకాలం పాటు విశిష్ట సేవలందించి ఉద్యోగ విరమణ పొందనున్న బూసిరెడ్డి వెంకట్రామ్ రెడ్డికి శనివారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన సభలో జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని శాలువాతో సత్కరించిజ్ఞాపిక అందజేసి అభినందించారు. ఈ సందర్భంగాడీఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగంలో నిజాయితీ,క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన విధి నిర్వహణకు బూసిరెడ్డి వెంకట్రామ్ రెడ్డి నిలువెత్తు నిదర్శనమని అన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా విద్యాశాఖలో ఆయన అందించిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని,విధి నిర్వహణలో సమయపాలన,పారదర్శకత,అంకితభావం,సేవా దృక్పథంతో పనిచేసి ఉపాధ్యాయులు,ఉద్యోగుల,అధికారుల,మన్ననలు పొందారని అన్నారు. ప్రతి ఫైల్‌ను నిశితంగా పరిశీలించి నిబంధనలకుఅనుగుణంగా పరిష్కరించడంలో వెంకట్రామ్ రెడ్డికి ప్రత్యేక గుర్తింపు ఉందని. జిల్లా విద్యాశాఖ కార్యాలయ పనితీరు మెరుగుపడటం,ప్రభుత్వ పథకాలు,కార్యక్రమాల అమలులో ఆయన చేసిన సేవలు విశేషమని,జూనియర్ ఉద్యోగులకుమార్గదర్శకుడిగా వ్యవహరిస్తూ,సేవాభావంతో పనిచేసిన ఆయన అందరికీ ఆదర్శప్రాయమైన ఉద్యోగిగా నిలిచారన్నారు. ఉద్యోగ విరమణ అనేది ప్రభుత్వ సేవలకు ముగింపు మాత్రమేనని జీవితంలో మరో కొత్త అధ్యాయానికి నాంది పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి ఆయురారోగ్యాలు,సుఖసంతోషాలతో ప్రశాంత జీవితం గడపాలని,జిల్లా విద్యాశాఖ తరపున వెంకట్రామ్ రెడ్డి అందించిన విశిష్టమైన సేవలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ తన అనుభవాన్ని సమాజ సేవకు వినియోగించాలని కోరారు. అనంతరం కార్యాలయ సహోద్యోగులు వెంకట్రామ్ రెడ్డి సేవలను స్మరించుకుంటూ ఆయనతో గడిపిన అనుభవాల్ని పంచుకున్నారు. కార్యక్రమంలో వెంకట్రామ్ రెడ్డి కుటుంబసభ్యులు, నోడల్ అధికారి కురుమయ్య,అసిస్టెంట్ కమిషనర్ రాజశేఖర్ రావు,పర్యవేక్షకులు నాగేందర్,సుజాత, టెక్స్ట్‌బుక్ మేనేజర్ నరసింహులు,శోభారాణి,కిరణ్ కుమార్,వెంకటయ్య,నూరుద్దీన్,షర్ఫుద్దీన్,జిల్లా కార్యాలయ అధికారులు వెంకటేశ్వర శెట్టి,వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొని వెంకట్రామ్ రెడ్డికిశుభాకాంక్షలు తెలిపారు.

# డయల్ యువర్ ఎమ్మెల్యే!

**-బాదితుల సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే**

**-జిల్లా ఆసుపత్రిలో రోగుల నుంచి వసూళ్లు**

**-సస్పెన్షన్ కు ఎమ్మెల్యే ఆదేశాలు**

**-విద్యుత్ సమస్య పై డి.ఈ కి కీలక ఆదేశాలు**

**-17వ,వార్డు సమస్యలు పరిష్కరించాలి**

**-కమిషనర్ ను ఆదేశించిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి**



**నాగర్ కర్నూల్ : జూన్ 27 (ప్రజా జ్యోతి)**

జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పేద రోగుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్న సిబ్బందిపై ఎమ్మెల్యేడా. కూచుకుళ్ల రాజేశ్ రెడ్డి ఆగ్రహం వ్యక్తచేశారు.
శనివారం క్యాంపు కార్యాలయంలో వే 2 న్యూస్ ఆధ్వర్యంలో నిర్వహించిన'డైల్ యువర్ ఎమ్మెల్యే' కార్యక్రమంలో బాధితుల ఫిర్యాదులపై స్పందించిబాదితుల సమస్యలను పరిష్కరించాలని ఆయా శాఖల ఆదేశించిన ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి.ప్రభుత్వ ఆసుపత్రిలో కొందరు సిబ్బంది వసూళ్లకు పాల్పడుతున్నారని ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డికి "డయిల్ యువర్ ఎమ్మెల్యే"కార్యక్రమం ద్వారా ఫిర్యాదు చేశారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే ఆసుపత్రిలో వసూళ్లకు పాల్పడుతున్న వైద్యులు, నర్సింగ్ సిబ్బందిని వేంటనే సస్పెండ్ చేయాలని ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ ఉషారాణికి ఆదేశించారు. అదేవిదంగా నాగర్ కర్నూల్ మండలపరిధిలోని కుమ్మెర,వసంతాపూర్,లింగసాని పల్లి గ్రామస్తులు విద్యుత్ సబ్ స్టేషన్లో లైన్ మెన్ లేక రాత్రివేళల్లో మగ్గుతున్నామంటూ ఆవేదన వ్యక్తం చేయాడంతో స్పందించిన ఎమ్మెల్యే విద్యుత్ శాఖ డి.ఈ తో మాట్లాడి రాత్రివేళ విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని,అదేవిదంగా లైన్ మెన్ నియమించి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. బిజినపల్లి మండల పరిధిలోనిగౌరారం గ్రామానికి చెందిన ఇస్లావత్ గణేష్ తన భూమి సమస్యను పరిష్కరించాలని కోరగా సర్వే నెంబర్ 48 లోని తన సమస్య పరిష్కరం కోసం సోమవారం ఫిర్యాదు దారుడు కార్యాలయానికి వస్తాడని సమస్య పరిష్కరించాలని తహసీల్దార్ మునీరొద్దీన్ ను ఆదేశించారు. నాగర్ కర్నూల్ పట్టణంలోని 17వ,వార్డులో సిసి రోడ్డు,డ్రైనేజీ సమస్యలు,కొత్త ఇండ్లకు నెంబర్ల కేటాయింపు,షాపుల అధిక అద్దెపై ఫిర్యాదు చేసి సమస్య పరిష్కారం చేయాలని కోరడంతో స్పందించిన ఎమ్మెల్యే మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డితో ఫోన్లో మాట్లాడి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ద్రుష్టి సారించాలని ఆదేశించారు.

## వీబీ గ్రామ్ జీ చట్టాన్ని అమలు చేయొద్దు

**- సుప్రీంకోర్టులో సవాల్ చేయాలి..**

**- గ్రామీణ కుటుంబాలకు ఉపాధి హక్కు చట్టం తీసుకురావాలి**



మహబూబ్ నగర్, జూన్ 27 ( ప్రజా జ్యోతి బ్యూరో ) : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వీబీ గ్రామ్ జీ చట్టాన్ని తెలంగాణలో అమలు చేయవద్దని, ఆ చట్టాన్ని సుప్రీంకోర్టులో సవాల్ చేయడంతో పాటు గ్రామీణ కుటుంబాలకు ఉపాధి హక్కు కల్పించే ప్రత్యేక చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకురావాలని తెలంగాణ ఉపాధి హామీ హక్కుల వేదిక మంత్రివర్గ ఉపసంఘాన్ని కోరింది. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో మంత్రివర్గ ఉపసంఘం చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో తెలంగాణ ఉపాధి హామీ హక్కుల వేదిక, వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ద్వారా కూలీలకు లభిస్తున్న పని అడిగే హక్కును వీబీ గ్రామ్ జీ చట్టం హరించేస్తోందని, సంవత్సరంలో ఎప్పుడైనా పని కోరే అవకాశాన్ని తొలగించి 60 రోజుల 'వర్క్ హాలిడే' విధానాన్ని ప్రవేశపెట్టడం కార్మికుల ప్రయోజనాలకు విరుద్ధమని ఆందోళన వ్యక్తం చేశారు. దీనివల్ల ఎస్సీ, ఎస్టీ వర్గాలకు సంబంధించిన అభివృద్ధి పనులు కూడా దెబ్బతినే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఈ చట్టం ద్వారా రాష్ట్రాల పరిపాలనా స్వేచ్ఛను కేంద్రం పరిమితం చేస్తోందని, రాష్ట్రాలు 40 శాతం నిధులు భరిస్తున్నప్పటికీ రాజకీయ ప్రయోజనాల కోసం కేంద్రం ఆధిపత్యం చెలాయించే అవకాశం ఉందని విమర్శించారు. జనవరి 2న తెలంగాణ అసెంబ్లీలో వీబీ గ్రామ్ జీ చట్టానికి వ్యతిరేకంగా ఆమోదించిన తీర్మానానికి కట్టుబడి ఉండాలని, గ్రామీణ కుటుంబాల ఉపాధి హక్కులను పరిరక్షించే కొత్త చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం రూపొందించాలని కోరారు. ఇందుకోసం సిద్ధం చేసిన ముసాయిదా బిల్లును కూడా ప్రభుత్వానికి అందజేశారు. ప్రజా సంఘాల అభిప్రాయాలను మంత్రివర్గ ఉపసంఘం సానుకూలంగా స్వీకరించినట్లు తెలిపారు. వీబీ గ్రామ్ జీ చట్టంలోని సెక్షన్-30 ప్రకారం రాష్ట్రాలు తమ సొంత చట్టాన్ని రూపొందించుకునే అవకాశంపై ప్రభుత్వం పరిశీలన జరుపుతోందని, చట్టంలోని లోపాలను విశ్లేషించి అవసరమైతే సుప్రీంకోర్టులో పోరాడేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తామని హామీ ఇచ్చింది. ఈ నెల 29న ఢిల్లీలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి, అన్ని రాష్ట్రాల పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మంత్రులతో జరిగే సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రి సీతక్క ఈ చట్టంపై తెలంగాణ అభ్యంతరాలను గట్టిగా వినిపిస్తారని మంత్రివర్గ ఉపసంఘం వెల్లడించింది. సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, కమిషనర్ దివ్య దేవరాజన్‌తో పాటు వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## చెక్కులు దొంగిలించి మోసాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర నేరస్థుడు అరెస్ట్

మహబూబ్‌నగర్, జూన్ 27 ( ప్రజా జ్యోతి బ్యూరో ): చెక్కులు దొంగిలించి అమాయకులను లక్ష్యంగా చేసుకుని మోసాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర నేరస్థుడిని మహబూబ్‌నగర్ టూ టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. జిల్లా పోలీసుల సమర్థవంతమైన దర్యాప్తుతో నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం, క్రైం నంబర్ 166/2026 కేసులో నిందితుడు డి. సిద్దేష్ అలియాస్ దండన్నగారి సిద్దేష్ (34), కర్నూలు జిల్లా కిస్తాపురం గ్రామానికి చెందిన వ్యక్తిని అరెస్టు చేశారు. విచారణలో వెల్లడైన వివరాల ప్రకారం, ఈ నెల జూన్ 1న మహబూబ్‌నగర్ న్యూ టౌన్‌లోని ఎస్‌బీఐ శాఖకు వెళ్లిన నిందితుడు, చెక్‌బుక్ కోసం దరఖాస్తు రాస్తున్న మహమ్మద్ అసదుల్లా అనే వృద్ధుడికి సహాయం చేస్తానని నమ్మించి, అతనికి తెలియకుండా చెక్‌బుక్‌లోని సంతకం చేసిన ఒక చెక్కును దొంగిలించాడు. అనంతరం ఆ చెక్కును ఉపయోగించి అనంతపురం జిల్లా రాంనగర్ ఎస్‌బీఐ శాఖ వద్ద డబ్బులు జమ చేయడానికి వచ్చిన మరో వ్యక్తిని మోసం చేసి, అతని వద్ద నుంచి రూ.90 వేల నగదు తీసుకున్నాడు. దొంగిలించిన చెక్కు ద్వారా అతని ఖాతాలో రూ.90 వేల జమ చేసి మోసానికి పాల్పడ్డాడు. అలాగే 2025 ఫిబ్రవరిలో మహబూబ్‌నగర్ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎస్‌బీఐ క్లాక్ టవర్ శాఖలో ఇదే తరహాలో మరో వృద్ధుడి చెక్కును దొంగిలించి రూ.50 వేల నగదును మోసపూరితంగా డ్రా చేసినట్లు విచారణలో తేలింది. నిందితుడిపై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని వివిధ పోలీస్ స్టేషన్లలో మొత్తం 16 కేసులు నమోదైనట్లు పోలీసులు గుర్తించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసులు ప్రజలకు పలు సూచనలు చేశారు. బ్యాంకులకు వెళ్లినప్పుడు అపరిచిత వ్యక్తుల సహాయం తీసుకోవద్దని, చెక్కులు, ఏటీఎం కార్డులు, పిన్ నంబర్లు వంటి వ్యక్తిగత బ్యాంకింగ్ వివరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని హెచ్చరించారు. బ్యాంకుల వద్ద అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తులు కనిపిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్--100కు సమాచారం అందించాలని కోరారు. కేసును సమర్థవంతంగా దర్యాప్తు చేసి నిందితుడిని అరెస్టు చేసిన టూ టౌన్ ఎస్ఐ విజయభాస్కర్, హెడ్ కానిస్టేబుల్ శేఖర్, పోలీసు కానిస్టేబుళ్లు శ్రీను, అశోక్‌లను జిల్లా ఎస్పీ జానకి అభినందించారు.



# ఊరు అభివృద్ధి కోసం అఖిలపక్షాన్ని ఏర్పాటు చెయ్యాలి

**4000 రూపాయల కోసం అఖిలపక్షం సమావేశమా?**
**అన్ని పార్టీలు నాయకులకు విజ్ఞప్తి..**
**మీసాల రామన్న మాదిగ తెలంగాణ దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు.**



వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్
మండల కేంద్రంలో గ్రామపంచాయతీ సెక్రెటరీ, ఓ పత్రిక విలేకరికి మధ్య జరుగుతున్న పంచాయతీ. ఓ పత్రిక విలేఖరి, పంచాయతీ సెక్రెటరీ మండల కేంద్రంలో ఎయిర్టెల్ టవర్ మట్టి కొట్టడానికి గ్రామపంచాయతీ ట్రాక్టర్ ఉపయోగించి, వచ్చిన కిరాయి 4వేల రూపాయలను పంచాయతీ సెక్రెటరీ ఫోన్ పే కు, ఎయిర్టెల్ టవర్స్ సంబంధించిన కాంట్రాక్టర్ వేయడం జరిగిందని. ఆ పంచాయతీ సెక్రెటరీని ఒక విలేకరి మీ అకౌంట్లోకి ఎలా అమౌంట్ వేసుకుంటారని అడిగారు. వాళ్ళిద్దరూ మధ్యలో జరిగిన సంభాషణలో ఏది ఎలా జరిగిందో వాళ్ళిద్దరికీ తెలుసు. పంచాయతీ సెక్రెటరీ ఆ విలేఖరిపై పోలీస్ స్టేషన్లో కేసు పెట్టుకోవడం జరిగింది. ఆ విలేకరి నామీద కేసు అయిందని అతను ఒక న్యాయస్థానాన్ని ఆశ్రయించడం జరిగింది. ఈ 4వేలకు అఖిలపక్షం సమావేశం ఏర్పాటు చేసి, పంచాయతీ సెక్రెటరీకి మేము సపోర్ట్ ఉంటున్నామని చెప్పడం అఖిలపక్షం ఏర్పాటు చేయడం ఎంతవరకు సమంజసం. స్వతంత్రం వచ్చి 76 సంవత్సరాలు అవుతుంది, వీపనగండ్ల మండల కేంద్రంలో ఇప్పటికీ ఎమ్మార్వో ఆఫీస్, ప్రభుత్వ కార్యాలయులు లేవు, ఇలాంటి దాని కోసం అఖిలపక్షం ఏర్పాటు చేయండి. వీపనగండ్ల కు వచ్చిన గురుకుల పాఠశాల కొత్తకోటలో ఉంది. మన ఊరికి ఇప్పటికీ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫీస్ వచ్చేది ఉంది దాని కోసం పోరాటం చేయండి. మన మండల కేంద్రానికి కోర్టు ఏర్పాటు కావాలి, దానికోసం అఖిలపక్షం ఏర్పాటు చేయండి. వీపనగండ్ల మండల కేంద్రానికి చుట్టుపక్కల గ్రామాలకు బిటి రోడ్లు కోసం, వీపనగండ్ల మండల కేంద్రంలో మహిళ సమాఖ్య భవనం, గ్రామ పంచాయతీ భవనం, ఇలా చాలా సమస్యలు ఉన్నాయి. ఇలాంటి పైన అఖిలపక్షం సమావేశం ఏర్పాటు చేసి, ఊరు అభివృద్ధి కోసం పాటుపడాలని కాంగ్రెస్, బీఆర్ఎస్, సిపిఎం, బిజెపి, ప్రజాసంఘాల నాయకులకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఇలాంటి దాంట్లో అఖిలపక్షం ఏర్పాటు చేసుకొని పోరాటం చేస్తే దానికి అర్థం ఉంటదాని నా యొక్క అభిప్రాయం. వీపనగండ్ల మండల కేంద్రంలో ఒక బీసీ హాస్టల్ పరిస్థితి దుర్మార్గంగా ఉంది. వీపనగండ్లలో ప్రభుత్వ పాఠశాలలోని నిరుపేద విద్యార్థులు చదువు ఎలా ఉందని దానికోసం ప్రయత్నం చేయండి. అఖిలపక్షం అన్ని చెప్పి సపోర్ట్ చేసిన పార్టీలన్నీ విమర్శించడం లేదు, ఊరు అభివృద్ధి పార్టీలు పక్కనపెట్టి ఐక్యతకండి. దానికొక అర్థం అఖిలపక్షం అంటే. బాధతో నేను అడుగుతున్న. కాంగ్రెస్ ప్రభుత్వం జూపల్లి కృష్ణారావు సారధ్యంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. కానీ గ్రామంలో అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు రాలేదు. వీటికోసం అఖిలపక్షం ఏర్పాటు చేయాలని నా యొక్క మనవి.

# ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలి

## జిల్లా వైద్యాధికారి డా. ఏ. శ్రీనివాసులు



మహబూబ్‌నగర్, జూన్ 27 ( ప్రజా జ్యోతి బ్యూరో ): పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనే లక్ష్యంతో జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో శనివారం మహబూబ్‌నగర్ పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. పాత జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయం నుంచి పాన్ చౌరస్తా, లైబ్రరీ, బండ్లగేరి మీదుగా సాగిన ర్యాలీని నగర మేయర్ గుమ్మల మమత, జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డా. ఏ. శ్రీనివాసులు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ గుమ్మల మమత మాట్లాడుతూ, ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి, పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. ర్యాలీని ఉద్దేశించి జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డా. ఏ. శ్రీనివాసులు మాట్లాడుతూ, జూన్ 28న నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమానికి సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. వైద్యులు, పర్యవేక్షక సిబ్బంది, ఫార్మసీ అధికారులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని శాతం వంద విజయవంతం చేయాలని ఆదేశించారు. జిల్లాలో 0 నుంచి 5 సంవత్సరాల లోపు 1,06,208 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడానికి 676 పోలియో బూత్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వీటిలో పట్టణ ప్రాంతాల్లో 93, గ్రామీణ ప్రాంతాల్లో 583 బూత్‌లు ఉండగా, అదనంగా 18 ట్రాన్సిట్ పాయింట్లు, 24 మొబైల్ బృందాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఆదివారం పోలియో చుక్కలు వేయించుకోలేని చిన్నారులకు సోమవారం, మంగళవారం ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 2,01,448 ఇళ్లను లక్ష్యంగా తీసుకుని, అందులో పట్టణ ప్రాంతంలో 49,595, గ్రామీణ ప్రాంతంలో 1,51,853 ఇళ్లను సందర్శించనున్నట్లు పేర్కొన్నారు. ఈ అవగాహన ర్యాలీలో 54వ డివిజన్ కార్పొరేటర్ ఫర్హాత్ బేగం, పీఓ (సీహెచ్ఐ) డా. శైలజా, పీఓ (ట్రెప్సీ ఉ ఎయిడ్స్) డా. రాజు, డా. పులి విద్య, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ నటరాజు, డా. రాఘవేందర్, యూపీహెచ్‌సీ వైద్యాధికారులు, ఆరోగ్య విద్యాధికారి హన్మంతు, ఎంపీహెచ్ఈవోలు, వీసీసీఎంలు, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు టిప్పర్ల పట్టివేత



నారాయణపేట ప్రతినిధి జూన్ 27 (ప్రజా జ్యోతి)
నారాయణపేట జిల్లా, మరికల్ మండల పరిధిలోని రాయచూర్ రోడ్డుపై టాస్క్ ఫోర్స్, మరికల్ పోలీసుల ప్రత్యేక తనిఖీల్లో అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు టిప్పర్లను పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించింది.
వివరాలు:
1)బోయ వెంకటేష్, తండ్రి కృష్ణయ్య, మచన్‌పల్లి గ్రామం, మహబూబ్‌నగర్ జిల్లా.
2)శివ, తండ్రి మల్లేష్, తీగలపల్లి గ్రామం, నవాబ్‌పేట్ మండలం, మహబూబ్‌నగర్ జిల్లా.
3)బొంత రామకృష్ణ, తండ్రి వెంకటయ్య, మరికల్ గ్రామం ఉ మండలం.
ఈ సందర్భంగా మరికల్ ఎస్సై విక్రమ్ మాట్లాడుతూ… ఎలాంటి పరిమిషన్ లేకుండా అక్రమంగా ఇసుక రవాణాకు పాల్పడిన ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.
అక్రమ ఇసుక రవాణా, ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని, ప్రజలు కూడా ఇటువంటి అక్రమాలపై సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని ఎస్సై విక్రం విజ్ఞప్తి చేశారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**ప్రజాపాలనలో భాగంగా లబ్ధిదారులకు చెక్కులు అందజేత**

**అడ్డాకుల, జూన్ 27 ( ప్రజా జ్యోతి ):**
రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా అడ్డాకుల మండల కేంద్రంలో శనివారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ దశరథ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా అచ్యుత రెడ్డి, సంజీవ రెడ్డిలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసి, అవసర సమయంలో ప్రజలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని నాయకులు పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు జి. విజయమోహన్ రెడ్డి, ఎలుసరి బాలయ్య, రాములు, దేవరకద్ర మైనార్టీ సెల్ నాయకుడు షఫీ, మదనాపురం మార్కెట్ డైరెక్టర్ శేఖర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పరశురాం, దేవరకద్ర అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ప్రేమ్ కుమార్, యూత్ కాంగ్రెస్ నాయకుడు శరత్ కుమార్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు హనుమంతు, కురుమూర్తి స్వామి టెంపుల్ కన్వీనర్ మేఘనాథ్, రవీందర్ రెడ్డి, వార్డు సభ్యుడు రాఘవేంద్ర (కిట్టు), సీనియర్ నాయకులు ఎల్లన్న, మాజీ సర్పంచ్ రఘు మోహన్, బాలయ్య, శ్రీనివాసులు, రామన్న తదితరులు పాల్గొన్నారు.



# 0--5 ఏళ్ల ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయాలి

## అదనపు కలెక్టర్ నర్సింగ్‌రావు పిలుపు

**జోగులాంబ గద్వాల జిల్లాలో ఘనంగా పల్స్ పోలియో ర్యాలీ**

గద్వాల జూన్ 27(ప్రజా జ్యోతి ప్రతినిధి):జోగులాంబ గద్వాల జిల్లాలో పల్స్ పోలియో-2026 కార్యక్రమానికి ముందుగా అవగాహన ర్యాలీని ఘనంగా నిర్వహించారు.జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) నర్సింగ్‌రావు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం మాట్లాడుతూ,పోలియో రహిత సమాజ నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.జిల్లాలో 0--5 ఏళ్ల వయస్సు గల ఒక్క చిన్నారి కూడా మిస్ కాకుండా ప్రతి ఇంటిని సందర్శించి పోలియో చుక్కలు వేయాలని అధికారులకు సూచించారు.ఇది కేవలం వైద్య ఆరోగ్యశాఖ బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి తల్లిదండ్రుల బాధ్యత కూడా అని పేర్కొన్నారు.ర్యాలీలో "రెండు చుక్కలు-జీవితానికి రక్ష","పోలియోను తరిమేద్దాం-పిల్లలను కాపాడుదాం"అనే నినాదాలతో వైద్య సిబ్బంది ప్రజల్లో అవగాహన కల్పించారు.ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు ఇంటింటికీ తిరుగుతూ చిన్నారులకు పోలియో చుక్కలు వేయనున్నారు. జిల్లాలో 0--5 ఏళ్ల వయస్సు గల సుమారు 69,383 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం లక్ష్యంగా అధికారులు నిర్దేశించారు.ఇందుకోసం జిల్లా వ్యాప్తంగా 448 పోలియో బూత్‌లు,హౌస్ టు హౌస్ బృందాలు,13 ట్రాన్సిట్ టీమ్‌లు,12 మొబైల్ టీమ్‌లు ఏర్పాటు చేశారు.డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డా.మొహమ్మద్ ఆజ్గర్ అలీ మాట్లాడుతూ,మొదటి రోజు పోలియో బూత్‌లలో,అనంతరం ఇంటింటి సర్వే ద్వారా చుక్కలు వేస్తామని తెలిపారు.వలస కూలీలు, ఇటుక బట్టీలు,నిర్మాణ ప్రదేశాలు, బస్టాండ్లు,రైల్వే స్టేషన్లలో ప్రత్యేక బృందాలు పనిచేస్తాయని,ఒక్క చిన్నారి కూడా మిస్ కాకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డా.మొహమ్మద్ ఆజ్గర్ అలీ,జిల్లా టీబీ ప్రోగ్రాం అధికారి డా.జి.రాజు,మెడికల్ ఆఫీసర్ డా.ప్రియాంక,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది,అర్బన్ హెల్త్ సెంటర్ సూపర్‌వైజర్లు,ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

